REG No. M. 2185

The First Telgu Bi-weekly in Andhra Desa, The only Telugu News Paper for H E H The Nizam's Dominions. (Hyderabad Dn)

గోలకొండ పత్రిక

ప్రతి బుధవారము శనివారము ప్రకటింపఁబడును

హైదరాబాదు—దక్కను

GOLKONDA PATRIKA.

(o)3|47

సంపుటము ౫ | ప్రమోదూతనామసంవత్సర వైశాఖ బ॥ ౨ బుధవారము (14—5—30 | సంచిక ౨

కోర్టు కుబూలియ్యతులు

... కోర్టు కుబూలియ్యతులు ... అమ్మకమునకు సిద్ధముగా నున్నవి ...

గోలకొండ ప్రెస్,

కావలెను

... కావలెను. వెంటనే వివరములకై ఈ క్రింది విలాసమునకు వ్రాయుడు.

గోలకొండ ముద్రాక్షరశాల,
...

విలేఖకులు కావలెను.

ప్రతి తాలూకా నుండి ... విలేఖకులు కావలెను ... తమ విలాసము తెలుపవలెను.

సంపాదకుడు.

గ్రామసమాచారములు
(District News)

నైజాముసాగరుప్రాజెక్టు
నిజాంరాష్ట్రమునందలి ప్రచండ నిర్మాణము.

హైదరబాద రాష్ట్రమునందు నీటికరవును గూర్చి వార్తాపత్రికలు ఘోషించుచుండుట సహజమేకదా! కడుప్రాచీన కాలమునుండి యీరాష్ట్రము అన్నివిధముల వైభవోపేతమై తలరారుచున్నను నీటివసతి ప్రఫుల్లముగా లేనికారణమున పేదరికముతివ్రప్రవర్ధమానముగా పెచ్చుపెరుగుచున్నది. కుశాగ్రబుద్ధిగలవారు విద్యావిశారధులు సాహాయ్యమునవిట్టికొఱతలేకుండ కట్టలేర్పాటులెన్నియో జరుగుచునే యున్నవి వానిలో ప్రసిద్ధమైనది ప్రాజెక్టు పరిశ్రమ. దక్కను రాష్ట్రమునందలి నేక ప్రాజెక్టులు సిద్ధమైనవి ఇప్పుడు జరుగుచున్న నైజాంసాగరు ప్రాజెక్టు ప్రచండనిర్మాణమువబడుచున్నది నైజామాబాదయందలి పౌరమైన భూప్రదేశము కృషిచేయ బడుటలేమ వ్యర్థముగా అరణ్యమయమైయున్నది ఇట్లుండుటచే ప్రజలకు నష్టదాయకమని మహోన్నతభావించిన నిజాం ప్రభుత్వమువారు యీ ప్రాజెక్టును ప్రారంభించిరి. ఈ ప్రయత్నము నందలి ఉద్దేశము బీడు పడిన భూములను సాగుబడిజేయుటయే కొన బీడ్ జిల్లానుండి పాఱుచున్న మాంజ్రానది కష్టముగా అన కట్ట కట్టనుద్యమించబడినది. ఈనది యీప్రదేశమునకు చేరునప్పటికి ౪ంం మైళ్లు గుచున్నది దీని వెడల్పు౧౫౦౦ అడుగులు ఇది బాసారను గ్రామమునకు గోదావరిలో పడునప్పటికి ౩౫౦ మైళ్లుగుచున్నది దీని జలము నది నుండి వ్యవసాయమునకు తగిన సదుపాయములు లేనందున వాడబడుటలేదు అచ్చంపేట యను గ్రామసామీప్యమున నీయేటికడ్డముగా సేతువుగట్టి జలాశయము నేర్పాటుజేయుచున్నారు. ఇది ౧౯౨౩ వ ఫసలీలో ప్రారంభమైనది. దీనిలో ౫న పునాది దాదాపు ౭౫ అడుగుల కన్న తక్కువలేదు. పునాదిపైనుంచి అనగా నేలమట్టమునుంచి ౧ వరుసైతు ౧౧౫ అడుగులు కట్టపనియిప్పటికె ముప్పావు సాగినది. సంపూర్ణమైన పిదప కట్టపై ౧౪ అ వెడల్పుగల బాటవేయబడును. జలాశయపు కట్టంతయు కేవలము రాతి గారలతో కొన్ని కొండరాళ్లు తాను నేసుకొని గోడకట్టబడుచున్నది. ఎలసినన్ని రాళ్లను వినియోగించుటకు దాపునున్న కొండరాళ్లతో యుపయోగించుచున్నవి. అనకొండలతో కలసి గోడపొడవు దాదాపు ౪ మైళ్లు; కల్పితమైన కట్టమాత్రము దాదాపు ౨ మైళ్లు. ఎందు కొన్ని విభాగములు కలవు.

౧. ప్రధాన సేతువు

౨. కుండ సేతువు

౧. ప్రధానసేతువు నదిపాఱుచుల కడ్డముగానున్న గోడ ఇచట నీటిధాటుకు విశేషముగుట వలన దిట్టమైన గోడ కట్టబడి వలసియున్నది. జలమొకవైపు పాఱునట్లు సేతువు కట్టబడుచున్నది.

౨. కుండసేతువు కట్టు స్థలమున నీటిధాటుకులేదు. కొన బలిష్ఠమైన గోడగట్టుట ధనవ్యయమునకు కారణమగును తక్కువ వెడల్పుగల రాతిగోడ కట్టి దానిపైమట్టిగోడ నాధారపరచిరి.

నదివెల్లువయైనచో, అధికరించిన జలము పడిపోవుటకు ప్రవాహ గవాక్షములు నేర్పరచిరి. ఈ సేతువునకు ౨౫ కవాటములు కలవు. ఒక్కొక్కటి ౪౦ అ పొడవు ౧౫౧ అ వెడల్పు. ఈ యంత్రగతి శాస్త్రనైపుణ్యత ప్రశంసనీయము కవాటములు మనుష్య సహాయ్యము లేకయే, వెల్లువ వచ్చినచో తమంతనవే తెరచుకొని నీరుపోవ వీలగునట్లు నిర్మింపగలవు. వెల్లువ వలన సెట్టి యుపద్రవశంక లేదు. ఈ గవాక్షములు పాశ్చాత్య కల్పితములు.

అధోగతి తూములు

నదివలన జలాశయమున తేరెడు నదును,బురద మున్నగునవి పోవుటకే యధోగతి తూరలు నిర్మితమైనవి. వీనిద్వారా నికల్మషమంతయు పోగలదు. వీని నిడువు ౫ అ వెడల్పు ౧౫ అ

సాగుబడి తూములు

వీనిద్వారా నిరుపాలుకను సార్థకపడును. మాంజ్రానది యొడమవైపున నివికలవు.ఇవి౧౧

జలాశయము కట్టుట ముగిసినపిదప నీటివిస్తృత ౫ చదరపు మైళ్లుండును. జలాశయమునందలి జలము ౨౫౦౦౦ మిలియనుల ఘన అడుగులు. ౧౦౫ అడుగుల లోతుండి నిలచియుండును. ప్రస్తుతమున్నటువంటి ౩౫ గ్రామములు జలాశయము నిండినపిదప జలమయమైయుండును. కొన వారికి తగిన సహాయమును ప్రభుత్వము వారొసగుచున్నారు ప్రభుత్వమువారు యుదార హృదయులై యపార ధనమొసగుటచేత ప్రజలు మిగుల సంతృప్తులై గ్రామములను విడిచుచున్నారు. కోరినవారికి గిరు స్థలములయందు భూము లొసగబడుచున్నవి. మాకొనదగ్గా గ్రామముల నేర్పరచిన పట్టెంఢ్లకు పటేలుగిరి దొరుకగలదు.

ప్రధాన తూములు

జలాశయమునుండి నిరుపాలుకలకు ప్రధాన తూరలు నిర్మితమైనవి. వీనిలో ౧౧ గవాక్షములు కలవు అన్నిఖర్చులతో కలసి ఒక్కొక్క గవాక్షము ఖరీదు. దాదాపు రూ ౧౫౯౦౯. పంటకాలువ వీనినుండియే పాఱుచున్నది. ఈ కాలువకు బూర్గుల్ గ్రామముదగ్గర మనుముకట్టు కట్టబడినది ఇది చిత్రమైన పనిదనమును వెలిపుచ్చుచున్నది. పంటకాలువ పొడవు ౯౦ మైళ్లు వీనినుండి వాగులు ౧౧౦౦ మైళ్లదూరమువరకు తీయబడినవి కాలువల తూరలు ౯౦ మోరీలు ౯౭. కాలువయందలి అడుగు వెడల్పు ౧౦౦ అడుగులు, లోతు ౧౦౪ అడుగులు తుదమునకు కాలువలోని నీటిపాఱుదల ౩౪౦౦ ఘన అడుగులు దాదాపు ౩౨౪ గ్రామములకు నిరుపాలును. ౨, ౩౯, ౨౩౪ యెకరములకు కాలువల వలన వ్యవసాయవసతి యేర్పడగలదు దీనిలో ౯, ౦౦, ౦౦౦ యెకరములు వ్యవసాయము ప్రస్తుతము నిరాటంకముగా కాగలవు. ఈ కాలువయొక్క యిరుగడల విస్తారమైన భూప్రదేశమున్నది. వ్యవసాయదారులు తెచ్చుకొని, వెంటనే దరఖాస్తులు పెట్టుకొని భూమి సాగుబడిజేయుటకిదియే యదను. ఈ సారవంతమైన స్థలములయందన్ని పంటలు పండగలవు.

ఆలంపూరు
బాలహత్యకును పాని విడుదల
[స్వంతవిలేఖరి]

ఈ తాలూకాలోని ఇటికెలపాడు అను గ్రామములో సుమారు రెండు మాసములక్రిందట నొక బోయవాడు నొక బోయబాలుని ౫ ఏండ్లవానిని చంపెనని గ్రామమంతయు విశ్వసించెను, బాలునితల్లి ౫ మాసములక్రిందట వితంతువయ్యెను ఆమెకొకే బాలుడు. ఈ యాను హంతకుడైన బోయ ప్రేమించి పెండ్లిచేసికొనుమనెనట, అంత నొకనాటి సాయంకాలమా బోయవాడా పిల్లవానిని కాలిప్రొటవంటరిగా నిలిచికొనిపోయి గొంతుపిసికి చంపి బావిలోపడి చచ్చెనని లోకులు విశ్వసింపవలెనని వానిని బావిలో పారవేసి వచ్చెనట, పంచనామాలో ఈ వైవిష్యములు వ్రాయబడెను పోలీసువారు హంతకుని పట్టుకొని సాక్ష్యయుక్తముగా ఆలంపూరులో దబాబుచేయుగా మునిసిపుగారు నిషతుకు వానిని కమిటీలో చేసెను.

సెషనులో అనుమానపు పాజయగారు సాక్ష్యమువలన తనకు తీవా పిల్లవానిని చంపి నట్లు నమ్మకము కలుగలేదని విడుదలచేసెను. ఇప్పుడా బోయ మరల గ్రామములో సంపూర్ణ యుక్తంతుండె సుఖముగా నున్నాడు పోలీసువారిట్టి గొప్ప ఖూని నేరము సరిగా రుజువు చేసియు జయించకపోవుటచే మరల హైకోర్టులో మురాఫా చేయుదురని వినుచున్నాము. చేయుదురో యింతేచాలునని యూరయందు తెలియును. ఇంతటి ఘోరకార్యమును నేరక విడుదుట సంభావ్యముకాదు.

కలరా

ఈ తాలూకాలో కొన్ని గ్రామములలో కలరా ప్రారంభమైనది. ప్రాగటూరు కలుగొట్ల అను గ్రామములలో కొందరు చనిపోయినారు

పచ్చిచేపల కలరా

యీ కలరా ప్రాగటూరు జనులు పచ్చిచేపలు తినినందున కలిగినదని యందురు. అందుచే క్యాతూరు అను గ్రామములో పచ్చిచేపలు తినకూడదని నిర్ణయించుకొనినారు. ప్రాగటూరు గ్రామములోని జనులు చేపలు, గంపలు, పొతులు, మేకలు, అన్నిటిని గొనిపోయి మారెమ్మకే వతను బూజించి యీమెను పొలిమేర దాటించి "తల్లి మమ్ము ఇంక పీడింపకుము" అని వేడుకొనినారట.

నీటివసతి

ఈ తాలూక రాయచూరుజిల్లా చేరినది కొన రాయచూరులోని యితర తాలూకాలవలె యిచ్చటను నీటియిబ్బందికలదు, భూమిరాళ్ల భూమి నీరు ఉప్పునీరు. అవియు పాతళములో గొలదు. ఈస్థితిలో కలరావచ్చుట విచిత్రము కాదు ఇటీవలనే ౧౦ గ్రామముల జనుల తెలంగాణెంటు మన్నవోరగారికి మహజర్రాసికొని తమగ్రామములలో ప్రభుత్వము పక్షమునండి బావులు త్రవ్వించి వసతుల కల్పింపప్రార్థించినారు. మొన్ననె మన్నగారు ఈ ఫసలీసం వత్సరము అఖరులో బావులుత్రవ్వింతుమనిజవాబువ్రాసినారట.

శ్రోత్రసేకన్

ఇటీవల ఉండవెల్లియను గ్రామమునద్దగ్గరనుండిన ప్రొటెస్టెంటులని వారిని కర్నూలుకు సమీపముగా పాలించినారు. అందుచే సుమారు ౧౫౫ గ్రామముల కిబ్బందులు కలిగినవారిక్రైస్త్వాలకి మనవిచేసికొనగా త్వరలో అనగా నొక మాసములోపలనే నొక శ్రోత్రసేషను నేర్పాటు చేయుదుమని మాట యిచ్చినారట.

మెదకు
మెదక అవ్వలు తాలూకదారి గారిలేఖ.

నిషాన్ (౪౦౯) ౨౭_౭_౩౯

ఎం. కిషన్ రావు ప్రస్థాంధ్ర గ్రంథాలయముల కార్యదర్శిగారి సన్నిధికి.

మీ ౧౩వ ఖుర్దాదు సన్ ౧౩౩౯ ఫ. దరఖాస్తునకు ప్రత్యుత్తరముగ యీ క్రింది నిబంధనలకు లోబడిన సభను జరుపుటకు ఆజ్ఞయొసంగబడినది.

౧. అధ్యక్షులగువారు శాస్త్రి తరులు కాకూడదు. రాష్ట్రీయులై యుండవలెను

౨. సభలో ఇతరమతములను అవమానపరచునటువంటి యేవిషయమును చర్చింపకూడదు.

౩. విషయములు రాజకీయేతరములుగుట తప్పక విధాయకము.

దీని రెండోవ ప్రతి మెదకు జిల్లాపోలీసు సూపరింటెండెంటు మీముగారికి పంపుదు, కార్యస్థానమున కరిగి, తగు నిర్ణయించుటకు వ్రాయనైనది. ఆజ్ఞకొరకు గొరబడిన నిబంధనలు సంపూర్ణముగ దృష్టియందుంచు కొనవలయును.

దీని మూడోప్రతి పిస్తృతార్థము మెదకు సాహెబు అవ్వలతువ కోత్వాలు ఉమూరి అనుగారి సన్నిధికి పోగుపేట విషయమున జరిగిన కొద్రవాయి నిషాన్ (౧౬౩. ౧౬ వ ఫర్వర్ది ౩౯ ఫసలీ ఖిల్మీలా) పంపింపనైనది.

దీని నాలుగోవ ప్రతి మెదకు డివిజన్ సుప్రంతాలూకదారు గారికి తామిలుకొరకు పంపింపనైనది.

సంతకము

అవ్వలు తాలూకదారు

మెదకుజిల్లా.

విదేశ వస్త్ర బహిష్కారము.

ఫ్రాంసు

విదేశవస్త్ర బహిష్కారోద్యమము భారతదేశమునందు తీవ్రముగ కొనసాగు చుండుటచే జర్మనీ ఇంగ్లాండు బట్టల వ్యాపారములకే కాక ఫ్రాంసులో వస్త్ర వ్యాపారమునకు గూడ నష్ట ము వచ్చుచున్నది.

జర్మనీ

జర్మని వస్త్ర వ్యాపారుల కొరకు భారతదేశములో నున్న యేజంటుల కొన్నాళ్ల వరకు నెగుమతుల నాపవలసినదనియు, నిప్పటి బహిష్కార పరిస్థితులు చాల తీవ్రముగ నున్నవనియు సలహాల నిచ్చుచున్నారట. చవుక అర్ధకపు నూలు బట్టలను తయారుచేసి వంపు స్యాక్సన్ పారిశ్రామికుల కెక్కువ నష్టము వచ్చునని వారి యుద్దేశము.

జపాను

భారతదేశములో సాగుచున్న విదేశవస్త్ర బహిష్కారమును గాంచి జపానులోని బట్టల వ్యాపారు లెల్లరును చాల ...పడుచున్నారు.

సింగపూరు

ఇంగ్లాండులో రేవులందు సరుకులు ... యున్నను, బహిష్కార భయముచేత ఓడలలో నెక్కించుట లేదు. ఇండియాకువచ్చు స్టీమర్ల ప్రయాణము తగ్గింప బడినది. చాల స్టీమర్లు సగము ఖాళీతో బయలు దేరినవి.

మోటారు ఐక్యరాజ్య భోగము

[illegible]

గురువిద్యా కళాశాల

[illegible]

(హిందూ శ్రీ [illegible])

[illegible]

Photograph water & oil paintings [illegible]

[illegible]

స్వామి [illegible]

C/o గుండం సీతారామయ్యగారు

[illegible]

[illegible] సౌఖ్యము [illegible]

[illegible]

ఆతంక నిగ్రహ మాత్రలు

[illegible]

ఆతంక నిగ్రహ ఫార్మసీ

[illegible]

ఆంధ్ర బుక్కు డిపో

[illegible]	[illegible]
[illegible]	[illegible]
[illegible]	4_15_0
[illegible]	2_8_0
హిందూ [illegible]	7_8_0
[illegible]	5_2_0
[illegible]	1_0_0
ఆత్మకథ మహాత్మా గాంధీగారి [illegible]	1_4_0
[illegible]	

[illegible]

దేవివిలాస్ [illegible] దివ్యౌషధములు

1.	[illegible]	[illegible]	రు 2-0-0
2.	[illegible]	స్త్రీల గర్భాశయ రోగ నివారిణి	రు 2-0-0
3.	[illegible]	[illegible]	రు 1-0-0
4.	[illegible]	[illegible]	రు 1-0-0
5.	[illegible]	[illegible]	రు 0-9-0
		[illegible]	రు 1-0-0
6	[illegible]	[illegible]	రు 0-10-0
7.	[illegible]	[illegible]	రు 0-8-0
8.	సుగంధ [illegible]	(Scented depilatory)	రు 0-8-0

Devi Vilas
Hydcrabad (Dn)

Devi's reliable Remedies

దేవివిలాస్
హైదరాబాదు దక్కను.

జిందా తిలిస్మాత్

[illegible]

[illegible] జిందా తిలిస్మాత్

Zinda Tilasmath [illegible] హైదరాబాదు (దక్కను)

[illegible] అండు బ్రదర్సు

[illegible]

స్వదేశీ [illegible]

[illegible]

Caler Kristayya & Sons

[illegible] విత్తనములు

[illegible]

గోలకొండ పవర్ ప్రెస్సు

[illegible]

గోలకొండ పవర్ ప్రెస్సు

[illegible] హైదరాబాదు దక్కను

[illegible]

బ్రాహ్మణ సుదర్శన హోటలు

(Sudarshan Hotel)

[illegible] హైదరాబాదు

[illegible]

జెనిత్ ద్రాక్షాసవ

[illegible]

వి జెనిత్ కెమికల్ వర్క్సు

Zenith Drakshasav

[illegible]

Printed and Published by G. Ramakrishna Reddy at Golconda Power Press, Hyderabad.